క్లుప్తంగా

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



మొక్కలు నాటుతున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య

కల్లూరు: కల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య సమక్షంలో కల్లూరు బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం విద్యావిధానంపై వ్యక్తిత్వ వికాస నిపుణులు శివశంకర్ ప్రసాద్ మెలుకువలు, ప్రేరణ కల్పించారు. అనంతరం పాఠశాలల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కుతుంబాక్ శ్రీనివాస్, హెచ్‌ఎం మాధ వరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నగేష్, కోశాధికారి నారాయణరావు పాల్గొన్నారు.

'వివేకానంద'లో.. బొమ్మల కొలువు



బొమ్మల కొలువు నిర్వహిస్తున్న యాజమాన్యం

వైరా: వైరాలోని వాణి వివేకానంద పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం బొమ్మల కొలువు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు కలిసి రకరకాల బొమ్మలను అందంగా పేర్చి లక్ష్మీదేవికి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసే వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ వాణి, పాఠశాల కన్వీనర్ జనార్థన్, బేగం, డాన్స్‌మాస్టర్ కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ అందజేత

కల్లూరు: బస్టాండ్‌లో ప్రయాణికుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించిన కార్గో సిబ్బంది అభినందలు అందుకున్నారు. కల్లూరు నూతన బస్టాండ్‌లో సోమవారం ఉదయం ఎర్రబోయినపల్లికి చెందిన తాళ్ల రాములు తన సెల్‌ఫోన్‌ను మరిచిపోయి ఖమ్మం వెళ్లాడు. ఇది గమనించిన కండక్టర్ నల్లగట్ల మారేశ్వరరావు, కిన్నెర ఆనంద్ డిపో మేనేజర్ సూచనల మేరకు రాములు కుమారుడు వెంకటకృష్ణకు ఫోన్ ఇవ్వగా ఆయన కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం సిబ్బందిని డీఎం యు.రాజ్యలక్ష్మితో పాటు పి.విజయశ్రీ తదితరులు మారేశ్వర్ రావును అభినందించారు.

మండల నూతన కమిటీ ఎన్నిక



కార్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులతో జిల్లా కమిటీ నాయకులు

కొణిజర్ల: మండలంలోని బొట్లకుంటలో సోమవారం ఆలిండియా కార్స్ యూనియన్ అసోసియేషన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్ వర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పాపారావు, ప్రధాన కార్యదర్శి ఎండీ నవీద్ ఖాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీని ప్రకటించారు. కొణిజర్ల మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు, కార్యదర్శి హుస్సేన్ పాషా, కార్యవర్గ సభ్యులుగా యేసు, మనోజ్, బాలు ప్రకాశ్, నరసింహారావు గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్, చంటి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి రండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: బీఆర్‌ఎస్ పార్టీలో కొనసాగుతున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నుంచి వెళ్లిన కార్యకర్తలు తిరిగి సొంతగూటికి కాంగ్రెస్‌లోకి చేరాలని పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లౌకికవాద పార్టీ కాంగ్రెస్‌లోకి చేరడం మంచిదన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండారు నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణారావు, జానీ బాషా, పిచ్చిరెడ్డి, రంగారావు, రాజీవ్‌గాంధీ, వెంకట్రావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటనర్సయ్య, కృష్ణయ్య తదితరులున్నారు.

నిరుపయోగంగా క్రీడా మైదానాలు

- ఊరికి దూరంగా క్రీడా ప్రాంగణాలు
- పట్టించుకోని క్రీడాకారులు
- పలుచోట్ల దర్శనమిస్తున్న పిచ్చిమొక్కలు, చెత్త



పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న హిమామ్‌నగర్ క్రీడా మైదానం



నిరుపయోగంగా మారిన ఏన్కూరు క్రీడా ప్రాంగణం

ఏన్కూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికి తీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం పల్లెల్లో క్రీడా మైదానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ మైదానాలు గ్రామాలకు దూరంగా ఉండడంతో పాటు నిర్వహణ లేక పిచ్చిమొక్కలు పెరిగి చెత్తచెదారంతో నిండాయి. పంచాయతీకి ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మండలంలో 25 పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఖాళీ ప్రదేశాలు అన్వేషించారు. 25 పంచాయతీలకు గాను 19 పంచాయతీల్లోనే ప్రభుత్వ స్థలాలు దొరికాయి. జన్నారం, శ్రీరాంగిరి, కేసుపల్లి, రేపల్లెవాడ, ఎర్రబొడుతండ, భద్రుతండ పంచాయతీల్లో ప్రభుత్వ స్థలాలు లేక క్రీడా మైదానాలు ఏర్పాటు చేయలేదు. దొరికిన స్థలాన్ని బట్టి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు క్రీడా ప్రాంగణాల కోసం నిధులు ఖర్చు చేశారు. ఈ మైదానాలలో కబడ్డీ, ఖోఖో, హైజంప్, వ్యాయామాలు తదితర క్రీడలను ఆ పంచాయతీ పరిధిలోని విద్యార్థులు, యువకులు క్రీడలు ఆడుకోవచ్చు. కానీ యువత వీటిని వినియోగించడం లేదు. కారణం ఊరికి దూరంగా ఉండటం, నేర్పించే శిక్షకుడు లేకపోవడం. మండల పరిధిలోని నాచారం, హిమామ్‌నగర్, నూకలంపాడు, తూతకలింగన్నపేట, రాయమాదారం పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఊరికి దూరంగా ఉన్నాయి. దీంతో ఈ మైదానాలు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. కావున ఈ మైదానాలపై పంచాయతీ అధికారులు దృష్టి సారించి బాగు చేసి, పీఈటీలను నియమిస్తే గ్రామాల్లోని యువకులు క్రీడలపై ఆసక్తి చూపుతారని పలువురు అంటున్నారు.

ఆసక్తి చూపడం లేదు..



మండలంలో ఆరు పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఊరికి దూరంగా ఉన్నాయి. దూరంగా ఉండడం వలన విద్యార్థులు అక్కడికి వెళ్లడం లేదు. కొన్ని గ్రామాల్లో ఐదో తరగతి చదివే విద్యార్థులు ఉన్నారు. వీరు క్రీడలపై ఆసక్తి చూపడం లేదు. కొన్ని పంచాయతీల్లో ఈ మైదానాలను విద్యార్థులు ఉపయోగించుకుంటున్నారు. రాత్రి సమయాల్లో షటిల్ ఆడుతున్నారు.

– బయ్యారపు అశోక్, ఎంపీడీఓ, ఏన్కూరు

రుణాల వసూళ్లకు ప్రణాళిక



రుణాలపై సమీక్షిస్తున్న అధికారులు

కల్లూరు: మండల ఉషోదయ మహిళా సమాఖ్య పరిధిలోని 24 గ్రామ సమాఖ్యల నుంచి శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాల వసూళ్లకు అధికారులు సిద్ధమయ్యారు. ఈమేరకు డీపీఎం డి.శ్రీనివాస్, శ్రీనిధి ఆర్‌ఎం రవీందర్‌నాయక్, డీఎంజీ జనార్దన్, శ్రీనిధి మేనేజర్ చంటి, ఏపీఎం ఎం.వెంకట్రామారావు తదితరులు సోమవారం గ్రామ సమాఖ్యలు, గ్రామ దీపికలతో సమావేశమై మాట్లాడారు. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా కొత్త రుణాలు మంజూరవుతాయని తెలిపారు. ఈసందర్భంగా ఈనెల 31లోగా రుణాల చెల్లించేలా ఒప్పంద పత్రాలు తీసుకున్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు గుగులోతు నిర్మల, మండల సమాఖ్య అకౌంటెంట్ అపర్ణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ముఖాముఖి'ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

తల్లాడ: కేంద్ర సహకార శాఖా సహాయ మంత్రి బీఎల్ వర్మ తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మంగళవారం రైతులతో నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడలో సోమవారం జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయంత్రం 4 గంటలకు అన్నారుగూడెంలో కేంద్ర మంత్రి రైతాంగ సమస్యలైన సిరిపురం మేజరు కాలువ నీటి సరఫరా నిలిపివేత, ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు, ఇతర సమస్యలపై ముఖాముఖి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీజేపీ మరింత బలపడి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వెంకటరామారావు, కార్యదర్శి కృష్ణారావు, నాగేశ్వర్‌రావు, రాయల రమేష్, వెల్లంకి భాస్కర్ పాల్గొన్నారు.

చెరువులు ఎర్రబోడు పంచాయతీకే చెందాలి



మాట్లాడుతున్న ఎర్రబోడు పంచాయతీ పెద్దలు

కారేపల్లి: మండలంలోని ఎర్రబోడులో పంచాయతీలోని కుంటలు, చెరువులను సర్పంచ్ ఏకపక్షంగా పక్క పంచాయతీ మాణిక్యారానికి చెందేలా తీర్మానించారన్నారు. దీనిని రద్దు చేసి, ఎర్రబోడు పంచాయతీకే దక్కేలా చర్యలు తీసుకోవాలని ఎర్రబోడు పంచాయతీ ప్రజలు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఉప సర్పంచ్ వజ్జా నరేష్, సొసైటి మాజీ అధ్యక్షుడు ఈసాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజలు ఖమ్మంలో ప్రజాదర్బార్‌లో కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఉప సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్తీ రామచంద్రు, కరపటి లక్ష్మయ్య, బుగ్గా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి: మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ సభ్యుడు ధారావత్ రామ్మూర్తి నాయక్ విమర్శించారు. సోమవారం కారేపల్లి మండలంలో పాటిమీదిగుంపు, చీమలపాడు, రేలకాయలపల్లి, జైత్రాం తండా, రంగురాళ్లబోడు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. మిర్చి తోటలకు పరిశీలించి, రైతుల బాధలు తెలుసుకున్నారు. మిర్చి తోటలు నల్లి, తామరతో పూర్తిగా తుడుచిపెట్టుకుపోతున్నాయని రైతులు వివరించారు. ఎకరాకు రూ.1.50 లక్షల పెట్టుబడి పెడితే తెగుళ్లతో పంటలన్నీ నాశనమైనాయని తెలిపారు. రంగురాళ్లబోడులో మౌళికవసతులు లేక, పూరి గుడిసెలలో నివాసం ఉండడాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ధారావత్ రామ్మూర్తి నాయక్, టీపీసీసీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మాట్లాడారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్‌కు రైతు కష్టాలు పట్టడం లేదన్నారు. తండాలు అభివృద్ధి పట్టడం లేదని, పంచాయతీల నిధులు పక్కదారి పడుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు గోపాల్, వెంకటేశ్వర్లు, రాజేష్, కిషన్, బాలకృష్ణ, తారాచంద్, బాలాజీ, సూర్యనాయక్, నారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సాంబశివరావుకు సన్మానం



ఏఎస్సై సాంబశివరావును సన్మానిస్తున్న ఎస్సై సురేష్

తల్లాడ: ఏఎస్సైగా పదోన్నతి పొందిన సాంబశివరావును సోమవారం తల్లాడ పోలీస్ స్టేషన్‌లో సన్మానించారు. హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్సైగా పదోన్నతి పొందినందుకు ఆయన్ని శాలువాతో ఎస్సై సురేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరువ గోపాల్‌రావు, మోదుగు ఆశీర్వాదం, ఎర్రి నరసింహారావు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి



టీఎస్‌యూటీఎఫ్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్: రంగారెడ్డిజిల్లాలో ఈ నెల 13, 14న జరగనున్న టీఎస్ యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రమేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బాల నాగేశ్వరరావు, కొప్పుల శ్రీనివాసరావులు పిలుపు నిచ్చారు. సోమవారం సత్తుపల్లిలో మహాసభల పోస్టర్లను, నూతన సంవత్సర డైరీలను సీనియర్ ఉపాధ్యాయులు చక్రపాణి, సీతయ్యలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్‌రెడ్డి, ఐ.నాగేశ్వరరావు, రాహుల్, కె.వెంకటేష్, పి.రమేష్, మధు, సూర్యం పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సత్తుపల్లిరూరల్: జిల్లాలోని పలు ప్రైవేట్ కళాశాలల్లో ఇటీవల జరుగుతున్న ఘటనలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించకపోవడం సరికాదని ఎమ్మార్పీఎస్ నాయకులు పరిగడుపు లక్ష్మణ్, గోళ్లమూడి శ్రీనివాసరావు విమర్శించారు. సత్తుపల్లిలో సోమవారం జరిగిన సమావేశంలో కనీసం వసతులు లేకుండా ఫీజు వసూలు చేస్తుండడమే కాక ఒత్తిడి కారణంగా విద్యార్థులు ఆత్మహత్యాయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని ప్రైవేట్ కళాశాలల్లో ఫీజులు హాల్‌టికెట్ల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు గొల్లమందల ముత్తారావు, జానపాటి అశోక్, తడికమళ్ల దాసు, సింగపోగు రాంబాబు, గంధం రాఘవ, తల్లా అర్జున్, రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐ వితరణ



ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీ

వైరా: వైరాకు చెందిన ఎన్‌ఆర్‌ఐ జంగా భుజంగరావు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.5 లక్షలతో డిజిటల్ టీవీ, లైబ్రరీకి పుస్తకాలతో పాటు లైబ్రరీ సౌకర్యాలను అందజేశారు. ఆయన తల్లిదండ్రులు భద్రాచలం, మంగతాయారుల జ్ఞాపకార్థం వితరణ చేసి తన దాతృత్వాని చాటుకున్నారు. వీటిని నేడు ఎమ్మెల్యే రాములునాయక్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రంగారెడ్డి తెలిపారు.

లయన్స్‌క్లబ్ వితరణ..



విద్యార్థినికి లాప్‌టాప్ అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా గ్రేటర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద విద్యార్థినులకు లాప్‌టాప్‌లు అందించారు. వైరాకు చెందిన పాపగంటి నిఖిల్, లక్ష్మీపురం గ్రామానికి చెందిన మల్లు ఉమాకీర్తి అనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం లాప్‌టాప్‌లను లయన్స్ గవర్నర్ తీగల మోహన్‌రావు, పీడీజీ డాక్టర్ కాపా మురళీ కృష్ణల చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, లయన్ ప్రభాకర్‌రావు, శ్రీకాంత్, కిషన్‌రాయ్, శ్యాంబాబు, శ్రీనివాసరావు, చంద్రకళ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ లక్ష్మణ్‌ను అభినందించిన భట్టి



లక్ష్మణ్‌ను అభినందిస్తున్న భట్టి విక్రమార్క

మధిర: ఫొటోగ్రఫీలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించిన మధిర పట్టణ సీనియర్ ఫొటోగ్రాఫర్ బిక్కి లక్ష్మణ్‌ను మధిర శాసనసభ్యుడు మల్లు భట్టివిక్రమార్క సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఫొటోగ్రఫీలో వచ్చిన ఆధునిక సాంకేతిక విధానాలను భట్టి విక్రమార్కకు వివరించారు.

ప్రజల ఆదరాభిమానాలు పొందాలి..

మధిర పట్టణంలోని కళామందిర్ సెంటర్లో ఖమ్మం జీవీమాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి షోరూంను సోమవారం సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్కువ లాభాలతో నాణ్యమైన వస్త్రాలను అందించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత, కోనా ధనికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఖాళీల భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, 6, 7, 8వ తరగతుల మైనార్టీ బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. వివరాలకు 7331170864కు సంప్రదించాలని తెలిపారు.

ముందస్తు అరెస్టులు

ముదిగొండ: హైద్రాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు ముదిగొండ నుంచి డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. హైద్రాబాద్ తరలకుండా నిలిపివేశారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రాజు, మెట్టెల సతీష్, పురిమెట్ల సాయి, పారుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి



అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో మాళోత్ రాందాస్ నాయక్

కారేపల్లి: కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో నిర్వహించిన అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు మాళోత్ రాందాస్ నాయక్ దంపతులు పాల్గొన్నారు. ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు గుగులోత్ భీముడు ఇరుముడి కట్టుకున్న సందర్భంగా వారు హాజరై స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మేదరి వీరప్రతాప్ (టోనీ) సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, వైరా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా నాయకులు సుధాకర్, నాయకులు నాగవేణి, తాజుద్దీన్, జానీ, రాందాస్, సేట్రాం పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొనాలి



మాట్లాడుతున్న మానవతారాయ్

సత్తుపల్లి: భద్రాచలంలో ఈనెల 26నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపడుతున్న పాదయాత్రలో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ పిలుపునిచ్చారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో హాత్ సే హాత్ జోడో నినాదంతో రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. కాగా, సత్తుపల్లి జిల్లా డిమాండ్‌ను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధిస్తానన్నారు. నాయకులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, దేశిరెడ్డి సత్యనారాయణ, ఎం.డీ.ఫజల్‌బాబా, ఐ.కృష్ణ, దండు యోహాన్, కాంతారావు, రహ్మతుల్లా, ఖలీల్, సమ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అప్పారావు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలలో సోమవారం ప్రభుత్వం నుంచి వచ్చిన స్కూల్ బ్యాగ్స్, టైలు, బెడ్‌షీట్స్‌లను స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతిలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

కానిస్టేబుల్ అభ్యర్థికి ఆర్థిక సాయం



విద్యార్థి తండ్రికి నగదు అందజేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మల్లారపు రాజేష్ కానిస్టేబుల్ నియామకాల్లో భాగంగా ప్రభుత్వం నిర్వహించిన ప్రిలిమనరీ పరీక్షల్లో, ఈవెంట్స్‌లో అర్హత సాధించాడు. సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు శీలం శ్రీనివాసరెడ్డి, గిరిబాబు, గోపిరెడ్డి, లక్ష్మారెడ్డి, సారంగపాణి, గుజ్జుల అంకిరెడ్డిలు నాగరాజు కానిస్టేబుల్ మెయిన్‌పరీక్షల్లో రాణించడం కోసం ప్రిపరేషన్ నిమిత్తం రూ.23 వేల నగదును విద్యార్థి తండ్రి నాగరాజుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శీలం లక్ష్మి, ఉపాధ్యాయులు మారపాక బాబురావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

కేసు నమోదు

కారేపల్లి : ప్రేమ పేరుతో యువతిని వేధిస్తున్న యువకుడిపై సోమవారం కారేపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కారేపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం వెంకిట్యాతండా గ్రామానికి చెందిన యువతి (19)ని అదే గ్రామానికి చెందిన ఆంగోత్ మహేందర్ ప్రేమించాలని వెంటపడుతూ మానసికంగా వేధిస్తున్నాడు. యువకుడి వేధింపులు అధికంగా కావడంతో యువతి కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు కారేపల్లి ఏఎస్సై నాగరాజకుమారి మహేందర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మధిర: మధిరలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, పట్టణ, రూరల్ అధ్యక్షులు రమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, కుంచం కృష్ణారావు, కనపర్తి ప్రకాశ్‌రావు, కాసిని నాగభూషణం, మాదరాజు సాయిరామ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సత్తుపల్లిరూరల్: క్రీడల్లో ప్రతిభ చూపిన 'సాయిస్ఫూర్తి' విద్యార్థులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పాలిటెక్నికల్ క్రీడాపోటీల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విభాగం విద్యార్థులు అనేక క్రీడల్లో పాల్గొని విజయాలు కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. మొత్తం పది కళాశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు. తమ కళాశాలకు చెందిన వాలీబాల్ టీం వచ్చే నెల ఫిబ్రవరి 3, 4వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు హాజరౌతారని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను కళాశాలసెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ రఘుపతిరెడ్డి, కళాశాల డిప్లొమా డీజన్ రాంబాబు, డిపార్ట్‌మెంట్ హెచ్ఓఎస్‌లు, తోటి విద్యార్థులు అభినందించారు.

పోటీల్లో 'మిస్ట్'విద్యార్థులు..

ఈ నెల 5, 6వ తేదీలలో కొత్తగూడెంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో మిస్ట్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ హరికృష్ణ తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సీహెచ్ హరికృష్ణ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ సత్యనారాయణ, డీన్ జాకీర్ హుస్సేన్, రామచంద్రరావు, ముజ్జు, మణికంఠలు అభినందనలు తెలిపారు.